

'కాళేశ్వరం' మరో దేశంలో నిర్మించి ఉంటే

చరిత్రలో నిలిచిపోయేది: కేటీఆర్


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -87 మంగళవారం 10 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## టీపీసీసీ కొత్త కమిటీ

# వచ్చేసింది



### నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన ఏఐసీసీ

- కమిటీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు
- ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని, వంశీకృష్ణకు ఉపాధ్యక్ష పదవులు
- ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య కూడా వైస్ ప్రెసిడెంట్లు
- ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయికి ప్రధాన కార్యదర్శి పోస్టులు

హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. నూతన కమిటీలో పలువురు సీనియర్లు, యువ నాయకులతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టీపీసీసీ కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఏఐసీసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వీరిలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) నాయిని రాజేందర్‌రెడ్డి, వి. వంశీ కృష్ణ ఉన్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) బల్మూరి వెంకట్‌తో పాటు సీనియర్ నేత, మాజీ మంత్రి బసవరాజు సారయ్య కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. టీపీసీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు 69 మందిని ప్రధాన కార్యదర్శులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ జాబితాలో కూడా పలువురు శాసనసభ్యులకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయి తదితరులు ఉన్నారు.

## సీడబ్ల్యూసీ వల్లే

# డిజైన్ మార్పు

### కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ.

- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం,
- మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి



2లో.



2లో.

## తెలంగాణలో భారీగా పెరిగిన బస్ పాస్ ధరలు..

- సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థుల బస్ పాస్ ధరలు పెంపు
- ఆర్డీనరీ బస్ పాస్ ధర రూ. 1,400కు పెంపు
- మెట్రో బస్సు ధరలు రూ. 300 నుంచి రూ.350 వరకు పెంపు

## మహిళలకు రూ. 182 కోట్ల విలువైన

# జీరో టికెట్లు జారీ

- మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 6,088 కోట్లు చెల్లించిన ప్రభుత్వం
- సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి

సూర్యాపేట **జూన్9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం విజయవంతంగా కొనసాగుతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లను జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. సోమవారం



సూర్యాపేట ఆర్టీసీ డిపోలో కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క ప్రసంగించారు. **మిగతాది 2లో...**

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

- అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన ప్రభాకర్ రావు
- సిట్ విచారణకు హాజరు
- ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో దర్యాప్తునకు సహకారం
- బీఆర్ఎస్ హయాంలో ట్యాపింగ్‌పై ప్రధాన ఆరోపణలు



2లో.

# చెలరేగిన మావోయిస్టులు

### మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం -ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన





రాయ్‌పూర్,**జూన్9(జర్నలిస్ట్ వార్త):** వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. **మిగతాది 2లో...**

## రైతుల ఖాతాల్లో

# రూ.15వేల కోట్లు

- ధాన్యం కొనుగోలు సొమ్ము జమ
- బిఆర్ఎస్‌పాలనతో పోల్చితే రూ.9,139కోట్లు అధికం
- 2023తోపోల్చితే 13లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ
- 8,378 కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో ధాన్యం దిగుబడి సంచలన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బి.ఆర్.ఎస్ పాలనతో పోల్చుకుంటే సరిగ్గా జూన్ 8 నాటికి అధికంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభు త్వం కొనుగోలు చేసిందని ఆయన వెల్లడించా రు. సోమవారం ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. బి.ఆర్.ఎస్ పాలన చివరి రోజుల్లో సరిగ్గా జూన్ 8 నాటికి ఆనాటి ప్రభుత్వం 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చే యగా, రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే జూన్ 8 నాటికి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని మంత్రి ఉత్తమ్ వివరించారు. **మిగతాది 2లో...**

# పథకం ప్రకారమే ఆయన లొంగిపోయారు

### : ఫోన్ ట్యాపింగ్ కేసుపై బండి సంజయ్

- అమెరికాలో కేసీఆర్ కుటుంబంతో చర్చల తర్వాతే లొంగిపోయారని ఆరోపణ
- సిట్ విచారణలో ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్



హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లొంగిపోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రభాకర్‌రావు ఒక పథకం ప్రకారమే లొంగిపోయారని ఆయన సోమవారం వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని తక్షణమే ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికాలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో ప్రభాకర్‌రావుకు కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాతే ఆయన లొంగిపోయారని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. "జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు. **మిగతాది 2లో...**

# చెలరేగిన మావోయిస్టులు

## మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం -ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

(మొదటి పేజి తరువాయి)
దోంద్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు.



గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ- సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాం÷-రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు- తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి -టైగర్ రిజర్వులో పార్టీ కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

------------

# సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్పు

హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):**
అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు.

"తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు. "ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా



ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.

**బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణపై వివరణ**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు.

ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు. విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

## 'కాళేశ్వరం' మరో దేశంలో నిర్మించి ఉంటే

# చరిత్రలో నిలచిపోయేది: కేటీఆర్

హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):**
కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమైంది. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేవలం కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే లక్ష్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ప్రభుత్వ వైఖరిని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును ఒకవేళ మరో దేశంలో నిర్మించి ఉంటే, అది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ మన దేశంలో కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం దీనిని



ఒక పావుగా మార్చుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాజెక్టు నిర్మాణం అనేది ఏ ఒక్క వ్యక్తి తీసుకున్న నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. దీనిని ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై ఉంటుంది" అని కేటీఆర్ వివరించారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో దాచిపెట్టాల్సింది ఏమీ లేదని, అయినప్పటికీ అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కమిషన్ ముందు మాజీ మంత్రి హరీశ్ రావు అన్ని అంశాలను కూలంకషంగా వివరించారని, ఇక కేసీఆర్ కొత్తగా చెప్పడానికి ఏమీ ఉండదని కేటీఆర్ తెలిపారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే దిశగా అడుగులు వేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్‌లో ఎవరూ భయపడరని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేవలం మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

# సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. నిన్న హైదరాబాద్‌కు తిరిగొచ్చిన ఆయన ఈరోజు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. దర్యాప్తునకు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నెలల తరబడి అమెరికాలో ఉన్న ఆయన నిన్న నగరానికి చేరుకున్నారు.

ఆదివారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన ప్రభాకర్ రావు, భారత్‌కు వచ్చిన మూడు రోజుల్లోగా అధికారుల ముందు హాజరుకావాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయన సిట్ విచారణకు మార్గం సుగమమైంది.ఇక, ఈ కేసులో ఏ1గా ఉన్న ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటికే రాధకిషన్ రావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న, భుజంగరావులను సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రభాకర్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి ఆయన అమెరికాలోనే ఉంటున్నారు. ఈ క్రమంలో భారత అధికారులు ఆయన పాస్‌పోర్ట్‌ను రద్దు చేయడంతో పాటు రెడ్ కార్నర్ నోటీసు కూడా జారీ చేశారు. ఏడాదికి పైగా విచారణకు సహకరించకుండా తప్పించుకు తిరుగుతున్నందున, నాంపల్లి క్రిమినల్ కోర్టు ఇటీవలే ఆయన్ను పరారీలో ఉన్న వ్యక్తిగా ప్రకటించింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రయాణ పత్రం కోసం భారత రాయబార కార్యాలయం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తరఫు న్యాయవాది గతంలో కోర్టుకు తెలియజేశారు.

# తెలంగాణలో మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ

(మొదటి పేజి తరువాయి)
మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందిస్తున్న ఉచిత ప్రయాణ సేవలకు సంబంధించి కొందరు వ్యక్తం చేసిన ఆందోళనలు అవాస్తవమని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళలు ఉచితంగా ప్రయాణించినప్పటికీ, ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి క్రమం తప్పకుండా చెల్లిస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం కింద తెలంగాణ ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 6,088 కోట్లు చెల్లించిందని వివరించారు."ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సులు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. దీనివల్ల సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతగానో దోహదపడుతోంది" అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉచిత ప్రయాణ పథకంపై వచ్చిన అనుమానాలను నివృత్తి చేస్తూ, ఆర్టీసీకి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# రైతుల ఖాతాల్లో రూ.15వేల కోట్లు

(మొదటి పేజి తరువాయి)
వానాకాలం సీజన్ లో రికార్డు స్థాయిలో దిగుబడి అ యిన ధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారిఅదనంగా 1,344 ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను చేపట్టిందని చెప్పారు. 2023 యాసంగి సీజన్‌లో నాటి ప్రభుత్వం 7,034 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జూన్ 8 నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం అదే యాసంగి సీజన్ లో 8,378 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అదే విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 12.33 లక్షల మంది రైతాంగానికి ప్రస్తుత ప్రభుత్వం రూ.15,121 కోట్లు చెల్లించిదని తెలిపారు.

# పథకం ప్రకారమే ఆయన లొంగిపోయారు

(మొదటి పేజి తరువాయి)
ఎవరి ఆదేశాలతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారో ప్రజలకు తెలియాలి" అని బండి సంజయ్ అన్నారు.ఫోన్ ట్యాప్ చేసి సేకరించిన సమాచారంతో ఏం చేశారని, ఆ ఆడియోలను ఎవరికి పంపారని ఆయన ప్రశ్నించారు. ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పాలనపై విశ్వాసం సన్నగిల్లుతోందని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు విచారణ కూడా ముందుకు సాగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుతో పాటు ఈ వ్యవహారంలో సూత్రధారులందరినీ దోషులుగా తేల్చి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణలో భారీగా పెరిగిన బస్ పాస్ ధరలు..

హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. వివిధ రకాల బస్‌పాస్‌ల ధరలను గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంచిన ఛార్జీలు సోమవారం (జూన్ 9) నుంచే అమల్లోకి వచ్చాయి. సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులు వినియోగించే పాస్‌ల ధరలు కూడా పెరిగాయి. సగటున 20 శాతానికి పైగా ఈ పెంపుదల ఉంది.

వివిధ పాస్‌ల పాత, కొత్త ధరలు ఇలా ఉన్నాయి

సాధారణ ప్రయాణికులు ఎక్కువగా వాడే ఆర్డినరీ బస్‌పాస్ ధర ఇప్పటి వరకు రూ. 1,150 ఉండగా, దీన్ని రూ. 1,400 కు పెంచారు.

మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ధర రూ. 1,300 నుంచి రూ.1,600 కు పెంచారు.

మెట్రో డీలక్స్ పాస్ ధర రూ. 1,450 నుంచి రూ. 1,800కు పెరిగింది.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినియోగించే ఇతర పాస్‌లు, గ్రీన్ మెట్రో ఏసీ బస్‌పాస్ ధరలను కూడా టీజీఆర్టీసీ సవరించింది. ఈ ఆకస్మిక పెంపుదల నెలవారీ పాస్‌లపై ఆధారపడే వేలాది మంది ప్రయాణికులపై అదనపు భారం మోపనుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులపై ప్రభావం పడనుంది.ఇటీవల హైదరాబాద్ మెట్రో టిక్కెట్ ధరలను కూడా పెంచారు. ఏడేళ్ల తర్వాత తొలిసారి ధరల పెంపును ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ మే 17న అమల్లోకి తెచ్చింది. మొదట 20 శాతం టిక్కెట్ ధరలను పెంచిన ఎల్ అండ్ టీ, ఆ తర్వాత 10 శాతం తగ్గించింది.

# ఈ నెల చివరి వారంలో తెలంగాణకు అమిత్ షా

హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల చివరి వారంలో తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు. దీంతో పాటు పసుపుబోర్డు లోగో ఆవిష్కరణలో కూడా పాల్గొంటారని ఆయా వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే నిజామాబాద్ నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలవారీ అద్దె ప్రాతిపదికన పసుపు బోర్డు కార్యాలయానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, జాతీయ పసుపు బోర్డు చైర్‌పర్సన్ పల్లె గంగారెడ్డిలుఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇందుకు అంగీకరించిన అమిత్‌షా తప్పకుండా విచ్చేస్తానని హామీ ఇచ్చినట్లు అరవింద్ ఒక ప్రకటనలో తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించే ఖచ్చితమైన తేదీని త్వరలోనే నిర్ణయించి తెలియజేస్తామని అమిత్‌షాకు తెలిపామని చెప్పారు. దేశంలోనే పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు కావడం పసుపు పండించే రైతాంగంలో హర్షం వ్యక్తమవుతోందని తెలిపారు.

# దుర్గం చెరువుపై హైడ్రా నజర్

హైదరాబాద్:**జూన్9(జర్నలిస్ట్ వార్త):**



: మాధాపూర్‌లో ని వరద ముప్పు ప్రాంతాలను హైడ్రా కమిషన ర్ ఏవి రంగనాథ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాల్లో వరద సాఫీగా సాగుతుం దా . ఎక్కడైనా ఆటంకాలున్నాయా అనే అంశాలను పరిశీలించారు. వర్షం పడితే నీట మునుగుతున్న నెక్టార్ గార్డెన్స్ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, జలమండలి అ ధికారులతో చర్చించారు. దుర్గం చెరువుకు ఎండాకాలంలో కూడా నీటి కొరత వుండదు క నుక.. వర్షాకాలంలో నీటి నిలువల స్థాయిని త గ్గిస్తే వరద పోటెత్తదని అధికారులు సూచించా రు. వర్షం పడితే నడుములోతు నీళ్లు తమ కాలనీలో నిలబడుతున్నాయని స్థానికులు కమిషన ర్‌కు విన్నవించారు. దుర్గం చెరువుకు ఇన్ ఫ్లో , ఔట్‌ఫ్లో ఎంతనే అంశాలను చెరువు చుట్టూ తి రిగి పరిశీలించారు. చెరువులోపలి తూముల ను, గేటులలను తిలకించారు. ఇందులో ఏ గే టు ఎత్తితే ఎంత నీరు వెళ్తుంది.. అనే అంశాల్ను అడిగి తెలుసుకున్నారు.%దుర్గం చెరువులో నీటిమట్టం నిర్ధారణకు ఇరిగేషన్, జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. వరద కాలువులను విస్తరించాల్సిన అవసరం ఉన్నా.. వర్షాకాలంలో అయినా కొంతమేర తగ్గిస్తే మాదాపూర్ ప్రాంతంలో వరద ముప్పు తిగ్గించడానికి వీలవుతుందా అనే విషయంపైట్క ఇందులో చర్చించనున్నారు. దుర్గం చెరువు దిగువ భాగంలో ఆక్రమణలతోపాటు.. వరద కాలువుకు ఉన్న ఆటంకాలను కూడా కమిషనర్ పరిశీలించారు. దుర్గం చెరువులో ఇనార్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై విచారించారు. అక్కడ పార్కు చేసిన వాహనాలకు సంబంధించి వాకబు చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు వరద కాలువకు ఆటంకం లేకుండా ఎంత మొత్తం నీరు విడుదల చేసినా సాఫీగా మల్కం చెరువుకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# లారీ ఢీకొని పంచాయితీ సెక్రటరీ మృతి

**సత్తుపల్లి/జూన్9(జర్నలిస్ట్ వార్త):**
రోడ్డు ప్రమాదంలో పంచాయతి కార్యదర్శి మృతి చెందిన సంఘటన పెనుబల్లి మండల పరిధిలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజర్ లో జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో స్కూటీని లారీ బలంగా ఢీ కొట్టడంతో పంచాయతీ కార్యదర్శి బాణోత్ సోనాలి (33) అక్కడికక్కేడే మృతి చెందింది. మృతురాలి పై నుండి లారీ వెళ్ళటంతో శరీర భాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. మృతురాలు పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తుంది. కల్లూరు మండలం నుండి



విధులకు హాజర్ అవ్వటానికి స్కూటీ పై పెనుబల్లి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటన పై స్థానిక పెనుబల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని



పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతి చెందిన సోనాలి కి భర్త,ఇద్దరు కుమారులున్నారు. సోనాలి మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**పర్వతగిరి/జూన్9(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య అందించబడుతుందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంటూరుపల్లి పాఠశాలలో తల్లిదండ్రులు గ్రామస్తులు అందరితో కలిపి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించబడుతున్నాయని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కొరకు. ఈ కార్యక్రమంలో గుంటూరుపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సాంబయ్య, సోమవారం ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ నారాయణరెడ్డి గుంటూరు పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్ వాడి సిబ్బంది మహిళా సమఖ్యా సభ్యులు ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకపోతే సీజ్ చేస్తాం

- ట్రాన్స్పోర్ట్ జె సి



**ఖమ్మం/జూన్9(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరో నాలుగు రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కానుండడంతో బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలని ట్రాన్స్పోర్ట్ జెసి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం వారు మాడుతూ ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని స్కూల్ బస్ లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. 15 ఏళ్లు దాటిన వాహనాలు నడిపినా, పరిమితికి మించి విద్యార్థులను బస్ లో తీసుకెళ్లిన, 60 ఏళ్లకు పైబడిన డ్రైవర్లు వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు

## పంపిణీ చేసిన అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు

**తల్లాడ/జూన్9(జర్నలిస్ట్ వార్త):** ద తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల సొంతింటి కలను తీర్చాలనే నేపథ్యంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను సోమవారం లబ్ధిదారులకు అందించారు. గ్రామ కార్యదర్శి



వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, పొన్నం కృష్ణయ్య, దుగ్గినేని వెంకటయ్య చేతుల మీదుగా అందించారు. గ్రామంలో సుమారు 40 మంది పేదలకు పట్టాలు అందించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలను త్వరత గతిన పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోవిందు సురేష్, గోగుల రాఘవ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన పరిశీలించిన జక్కంపూడి కిషోర్





తల్లాడ/జూన్9(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో పల్లె దవఖానను కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పల్లె దవాఖాన లో వైద్య పరీక్షలకోసం వచ్చే గ్రామ ప్రజలకు అందులో డాక్టర్ నీష్మ ఉంటుందని తెలిపారు. పల్లె దవాఖానను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అకాల వర్షాలు వల్ల విశ్వ జ్వరాలు రాకుండా చూడాలన్నారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సామినేని రామ్ అప్పారావు, వైద్య అధికారులు భాస్కర రావు , పెద్ద పుల్లయ్యరాందాసు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యూరియా వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి




**రాయపర్తి/జూన్9(జర్నలిస్ట్ వార్త)** యూరియా వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు.మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా మండలంలోని కాట్రపల్లి,బురహన్ పల్లి, మైలారం, మొరిపిరాల,తిర్మలాయపల్లి, గన్నరం గ్రామాలలోని రైతులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్లు,చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు.పర్యావరణ పరిరక్షణకు రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డా.రాజు, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, హరికృష్ణ గోపిక, భార్గవి,అర్చన, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

## - తహసిల్దార్ విజయ్ సాగర్

**వర్ధన్నపేట/జూన్9(జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ మామునూరు శ్రీధర్ లు అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభ వర్ధన్నపేట పట్టణం , ఇల్లంద ఉన్నత పాఠశాలలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఇల్లంద, వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ, రంగా అనిల్ కుమార్ అధ్యక్షత వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల సమన్వయం తో మండలంలో విధ్యార్థుల నమోదు శాతాన్ని ఎక్కువ గా పెంచడానినకి కృషి చేయాలని , గ్రామస్థాయిలో ఏఏపిసి కమిటీలు, విఓఏలు, మహిళా సంఘాలు, యువత, తల్లిదండ్రులు, అంగన్వాడీ లు ప్రతి రోజు బడిబాట కార్యక్రమం లో భాగస్వామ్యులై ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించాలన్నారు.



ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్,వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన సదుపాయం,అత్యాదునిక డిజిటల్ విద్య,ఉన్నత చదువులు చదివి ఎంతో భోధన అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, తదితర అనేక సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఎక్కువ అడ్మిషన్స్ వచ్చే విధంగా గ్రామస్థాయిలో కూడళ్లలో గ్రామ సభలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నీ రకాల మౌలిక వసతులు,మన ఊరు మన బడి,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాల ద్వారా కల్పించి,ఉపాధ్యాయుల కొరత లేకుండా చేసిందని, ప్రభత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి డిజిటల్ విద్య అందిస్తోందని అన్నారు. విధ్యార్థిని విద్యార్థులు ఈ





అవకాశాలను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బెట్రీస్, ఉపాధ్యాయులు డి రాజకుమారి, టి శ్రీనివాస్, జి సురేష్, పి రమణారావు, కుమారస్వామి, దేవయ్య, లలిత్ కుమార్, మదన్మోహన్, అశోక్, సునీత, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి/జూన్9(జర్నలిస్ట్ వార్త):** ఇటివల మండల ఎస్ ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ముత్యం రాజేందర్ సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుబొమ్మెర కళ్యాణ్ గౌడ్,మాజీ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ మహామ్ముద్, పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్, కందుకూరి కృష్ణ,వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

**- ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి. -జిల్లా డిసిఇబి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి**

**రాయపర్తి/జూన్9(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు మెరుగైన విద్య బోధనతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా డిసిఇబి సెక్రెటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన బడిబాట గ్రామ సభలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను అర్థం చేసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పని సరిగా పంపించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,అందించడంతో పాటు మంచి రుచికరమైన భోజనం అందజేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుకు గాను



సంవత్సరానికి ఒక లక్ష ముప్పై వేల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్,ప్రసాద్, ఏపిఎం కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్,ఉపాధ్యాయులు సునీత,సురేందర్,శర్మ,ప్రవీణ్,ప్రభాకర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

## మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మంజిల్లా బ్యూరో/జూన్9(జర్నలిస్ట్ వార్త):** అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరుఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటిపేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం- సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్- పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం తెల్లారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్. బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో 4 రోడ్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. 81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపారుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గత ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక



సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్, నీటి పారుదల కాల్వలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వందల కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి

# అధికారులు ప్రత్యేక దృష్టి చూపాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్





**భూపాలపల్లి/జూన్9(జర్నలిస్ట్ వార్త):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 22 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు



వేలేరు/జూన్9(జర్నలిస్ట్ వార్త): వేలేరు మండలకేంద్రంలో గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలలో భాగంగా ఆదివారం నుండి రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించి సోమవారం గ్రామంలోని మహిళలు బోనాలు ఆకర్షణగా తయారు చేసుకొని ఎత్తుకొని వెళ్లి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకొని గ్రామ ప్రజలపై ఎల్లవేళలా మీదీవెనలు ఉండాలని కోరుకోవడం జరిగింది.

## శ్రీగట్టుమల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపు





**వేలేరు/జూన్9(జర్నలిస్ట్ వార్త):**వేలేరు మండలంలోని మల్లికుదుర్లగ్రామ శివారులోని శ్రీగట్టుమల్లికార్జున స్వామి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయశాఖ వరంగల్ జిల్లా కమిషనర్ డి అనిల్ కుమార్ ఆదేశాను సారం శ్రీలక్ష్మీవెంకటేశ్వర సేవాసమితి సభ్యులు, దేవాలయ అర్చకులు సిబ్బంది ఒగ్గు పూజలు నాయి బ్రాహ్మణులచే హుండీ లెక్కింపు చేయగా 1,19,083 రూపాయలు వివిధ ఆర్జిత సేవలు అనగా పట్నాలు బోనాలు,అభిషేకాలు కేశఖండన రసీదుటికెట్ల పై తేదీ 29-03-2025 నుండి 08-06-2025 వరకు అనగా 72 రోజులకు గాను 4,49,687రూపాయలు -రావడం జరిగిందని దేవాలయ ఇ ఒ అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది సాంబరాజు, నాయిబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పెట్టుబడి సహాయం వెంటనే అందించాలి

### -సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్

**కల్లూరు/జూన్9(జర్నలిస్ట్ వార్త):** ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా పెట్టుబడి సహాయం వెంటనే అందజేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాదినేని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఖరీఫ్ రబీ సీజన్లో ఎకరానికి 12000 రూపాయలు రైతు బజార్ చెల్లిస్తాన ని చెప్పి 6000 రూపాయలు మాత్రమే రైతులు చెల్లించారని, అది పంట సాగు ముగిసిన తర్వాత చెల్లించడం వలన రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. ఈసారైనా సీజన్ ప్రారంభంలో నే పెట్టుబడి సహాయం అందిస్తే



రైతులకు ఉపయోగపడుతుందని కోరారు. రైతు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో జరగలేదని కాని వారికి రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని తొలి ప్రాధాన్యత రేకుల షెడ్లు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారికి ఇవ్వాలని కోరారు. రుతుపవనాలు తెలంగాణలోకి వచ్చే రాకముందే తుఫాను రావడంతో రైతులు అడపాదనప వర్షాలు పడక పోతాయని ఇప్పటికే ప్రతి సాగు చేశారని వెదజల్లే పద్ధతిలో వరి సాగు కూడా చేస్తున్నారని వారికి వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన కల్పించి రైతులుకు విత్తన నష్టం జరగకుండా చూడాలన్నారు. ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాల వెంకటేశ్వరరావు, జాజిరి శ్రీనివాసరావు, తన్నీరు కృష్ణార్జునరావు, ఐద్వా నాయకురాలు శిలం పకీరమ్మ, ఐదు మండలాల కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటికి అడ్డంగా అక్రమంగా అడ్డుగోడ నిర్మాణం

### అక్రమంగా ప్రహారీ నిర్మించారని బాధితుల అవేదన



**వేలేరు/జూన్9(జర్నలిస్ట్ వార్త)** వేలేరు మండల కేంద్రానికి కాళేశ్వరం మహేష్ అతని కుటుంబ సభ్యులు తమ ఇంటికి వెళ్ళే ప్రధాన రహదారిలో ఇంటి మార్గానికి అడ్డంగా అక్రమంగా ప్రహారి గోడ నిర్మించారని బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం వేలేరు మండలకేంద్రానికి చెందిన కాళేశ్వరం మహేశ్, అతని కుటుంబ సభ్యులు వృత్తిరీత్యా హైదరాబాద్లో ఉంటారు. కాగా వేలేరులో తమకు వారసత్వంగా ఉన్న ఇంటి ప్రక్కనే ఉన్నవారు అక్రమంగా ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టి ఇంటిలోకి వెళ్ళకుండా చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాకు వారసత్వంగా వస్తున్న ఇంటి దారిలో ప్రహారి గోడను ఎందుకు నిర్మించారని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతూ. దాడికి ప్రయత్నిస్తున్నారని బాధితులు తెలిపారు ఈ విషయమై స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వేళ్లగా ఎస్సై అందుబాటులో లేరని, సివిల్ వివాదాలకు పోలీసు స్టేషన్లో సంబంధం లేదని చెప్పారని. కాగా తమకు తాతలు, తండ్రుల నుండి ఇక్కడే ఉంటున్నామని, జీవనోపాధి కోసం హైదరాబాద్ లో ఉంటుండగా మాకు తెలుపకుండానే దారిలో అక్రమంగా గోడ నిర్మించిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# ఆపరేషన్ కగార్ ని నిలిపివేయాలి

### విప్లవకారులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి -వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ/జూన్9 (జర్నలిస్ట్ వార్త):**
మధ్య భారతదేశంలో ఆదివాసులపై జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ, శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలను జరపాలని కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శాంతి చర్చలు - విద్యార్థుల బాధ్యత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. సిపిఐ మావోయిస్ట్ పార్టీ శాంతి చర్చల జరపాలని పలు దఫాలుగా ప్రకటనలు విడుదల చేసినా కేంద్ర ప్రభుత్వం చర్చలకు సానుకూలత చూపకపోగ వ్యతిరేకిస్తున్న సందర్భంలో సమాజంలో ఉన్న ప్రజలు ఏ పాత్ర వహించాలి అని మేధావులు, విద్యార్థి సంఘాలు చర్చించారు. డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారతదేశం శాంతిని కోరుకునే దేశం అని, మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం సరికాదని, శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలనీ, ఆపరేషన్ కగార్ లో చనిపోయేవాళ్ళు ఈ దేశ పౌరులు, ఆదివాసులేననీ, ఏ సమస్య అయినా శాంతితో, చర్చలతోనే



ముగుస్తుందనీ, ఆపరేషన్ కగార్ రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగం బద్ధంగా నడుచుకునే ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించి విప్లవకారులతో చర్చలు జరపాలన్నారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను చంపడానికి వెళ్తున్న పోలీసులు, పారా మిలటరీ బలగాలు ఏకపక్షంగా కాల్పులు జరుపుతూ కనీసం విప్లవ కారుల శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండ, అమరుల కుటుంబ సభ్యుల పట్ల బీజేపీ ప్రభుత్వం కర్కషంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. అలాగే వీసీకె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని, మధ్య భారతదేశంలో ఉన్న ఈ దేశ మూల వాసులపై కేంద్ర ప్రభుత్వ పార మిలటరీ బలగాల తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే విప్లవ కారులతో చర్చలు జరిపాలని, మధ్య భారతదేశం లో జరుగుతున్న రాజ్యాంగ ఉల్లంఘనలను ఆపివేయాలి అన్నారు. భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమే అన్నారు. సిపిఐ(యంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ వలన ఆదివాసుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని, ప్రజల జీవించే హక్కుపైన కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి కుమారస్వామి, పీస్ కమిటీ రాష్ట్ర నాయకులు సాధిక్ అలీ, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు శంకర్ నారాయణ మార్క, సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చార్వక, పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేశ్, టి ఎస్ డి ఎస్ ఏ రాష్ట్ర కన్వీనర్ క్రాంతికుమార్, బిఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు శివ, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జున్ను రాజు, తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ఏఐడీఎస్ఓ కేయు అధ్యక్షులు మధు, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సనత్ జై సూర్య, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, బిఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, యువ రచయితల సంఘం నాయకులు హథిరాంలతో పాటు పలు సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యకవాదులు మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO: TELTEL/2023/87607

# శిక్షణలో భాగంగా ఐఏఎస్ అధికారులు



భూపాలపల్లి/జూన్9(జర్నలిస్ట్ వార్త): 2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సందర్శనకు వస్తున్న సందర్భంగా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని సోమవారం ఇంచార్జ్ కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. డా. ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, 2024 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ క్యాడర్ ఐఏఎస్ అధికారులు శిక్షణలో భాగంగా ఐదుగురు అధికారులు 2025 మే 5వ తేదీ నుండి జూన్ 22వ తేదీ వరకు శిక్షణలో ఉన్నారని అట్టి శిక్షణ లో భాగంగా మన జిల్లాలో ఈ నెల 11, 12 తేదీల్లో మన జిల్లాకు రానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు తెలంగాణ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

**సందర్శనలు ప్రదేశాలు**

పాండవుల గుట్ట,సింగరేణి బొగ్గు గనులు (ఓపెన్ కాస్ట్ అండర్‌గ్రౌండ్), ఎన్టీపీపి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం, కాళేశ్వరం

ఇరిగేషన్ ప్రాజెక్టు, కావల్ వన్యప్రాణి సంరక్షణ ప్రాంతం,జన్నారం పునరావాస గ్రామాలు,

ఎస్ఆర్ఎస్పీ, నిజామాబాద్,

బాసర ఆలయం ఐఐఐటి బాసర ఉన్నాయి.

ఈ సందర్భంగా డా. కందుకూరి ఉషారాణి, కోర్సు డైరెక్టర్ వి. శ్రీనివాస్, నోడల్ అధికారులు శిక్షణార్థులతో పాటు పర్యటనలో పాల్గొంటారని తెలిపారు. పోలీస్, సింగరేణి జనరల్ మేనేజర్, చీఫ్ ఇంజనీర్, కెటిపిపి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సి ఏ డి ఇరిగేషన్ డివిజన్, మహదేవ్‌పూర్ కార్యనిర్వహణాధికారి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం, కాళేశ్వరం, మేనేజర్, హరిత హొటల్, కాళేశ్వరం, తహశీల్దార్లు రేగొండ, భూపాలపల్లి మహదేవపూర్ అధికారుల పర్యటనకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ సూచించారు

ఈ కార్యక్రమం కింద అధికారులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలు పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అధికారులు సౌరభ్ శర్మ, భద్రాద్రి కొత్తగూడెం, సలోని ఛబ్రా, ఆదిలాబాద్, హర్ష చౌదరి, వికారాబాద్, కెరోలిన్ చింగ్తియనమావి, నిజామాబాద్, కోయ్యాడ ప్రణయ్ కుమార్, నారాయణపేట.



# చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సంతాప సభ



గణపురం/జూన్9(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రానికి చెందిన పసునూటి వెంకటేష్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా సోమవారం వెంకటేష్ దశదిన కర్మ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ మిత్ర బృందం పెద్ద ఎత్తున సంతాప సభను నిర్వహించగా కార్యక్రమంలో వెంకటేష్ చిత్రపటానికి మిత్ర బృందము. బంధువులు నాయకులు పుష్పాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ వెంకటేష్ కుటుంబానికి శివాజీ యూత్ తరపున అండగా ఉంటామని తెలుపుతూ కుటుంబ సభ్యులను ఓదార్చరు. యూత్ సభ్యులు వెంకటేష్ జ్ఞాపకాలని గుర్తు చేసుకుంటూ.సంతాప సభ ప్రారంభించే ముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు బంధువులు. నాయకులు పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో ముంగిట్లో శాస్త్ర శాస్త్ర వేత్తలు





**వర్ధన్నపేట/జూన్9(జర్నలిస్ట్ వార్త):** రైతు ముంగిట్లో ముంగిట్లో శాస్త్ర శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం సోమవారం వర్ధన్నపేట మండలం లో బండెతపురం గ్రామంలో నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో భాగంగా యం. హారిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఉద్యాన విభాగం) మాట్లాడుతూ నేల పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం, మాన్యం, పంట మార్పిడి, సమగ్ర చీడపీడల యాజమా న్యం, ఇంకుడు గుంతలు వల్ల వీటిని సేకరించటం, రశీదులను భద్రపరచుట వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు.ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, వరంగల్ ఎ వారు రైతు ముంగిట్లో శాస్త్ర శాస్త్ర వేత్తలు వేత్తలు అనే కార్యక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

మండల వ్యవసాయ అధికారి పి. విజయకుమార్ మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి వరిలో కలుపు యాజమాన్యం, పత్తిలో చీడ పురుగు నివారణ గురించి వివరించారు. డా.జి. స్వాతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ రైతులకు వరిలో యూరియాను తక్కువగా వాడటం వలన పంటకు కలిగే లాభాలు, సాగు ఖర్చు తగ్గించు కోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టి. మురళి, వ్యవసాయ విస్తరణ అధికారి, బండౌ తాపూరం గ్రామం , 42మంది రైతులు, టి. శేఖర్, హెడ్ మాస్టర్ సి. హెచ్. శ్రీవణ్ కుమార్ (ఎస్.డి.టి.) సి.హెచ్. ఆమని వ్యవసాయ విద్యార్థులు జశ్వంత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లక్ పల్లి గ్రామంలో చెరువులో మట్టి తవ్వకాలు



**ధర్మసాగర్/జూన్9(జర్నలిస్ట్ వార్త)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మల్లక్ పల్లి గ్రామ ఊర చెరువులో గత కొద్దిరోజుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు అని తేడా లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. అట్టి భూమిలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చారని వాటిని చూపిస్తూ అధికారులను తప్పుతవ పట్టిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు భూముల్లో మట్టి తవ్వకాలు జరపాలంటే సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకొని పర్మిషన్ పొందాలి కానీ వారికి ఎలాంటి అనుమతులు అవసరం లేదు రాజకీయ పలుకుబడితో మట్టి తవ్వకాలు జరుపుతున్నారని అక్రమంగా లక్షలాది రూపాయలు వెనకేసుకొస్తున్నారని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు మట్టి తీసిన ప్రాంతాన్ని విచారణ చేసి తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ: జగన్



అమరావతి,జూన్9(జర్నలిస్ట్ వార్త): సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. కొమ్మినేని అరెస్టు ఈ కోవలో జరిగిన కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ట్వీట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరపున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు.

తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా?

ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబుగారు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014-19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు.

కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి" అంటూ జగన్ హెచ్చరించారు.

# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

## అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

న్యూఢిల్లీ,జూన్9(జర్నలిస్ట్ వార్త): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య

ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్





హైదరాబాద్,జూన్9(జర్నలిస్ట్ వార్త): కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

# సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

## నేడు బోధన్ బంద్‌కు పిలుపు

బోధన్,జూన్9(జర్నలిస్ట్ వార్త): నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీప్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

అమరావతి,జూన్9(జర్నలిస్ట్ వార్త): అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికాదన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూములు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా?అని నిలదీశారు. వాక్ స్వాతంత్య్రం పేరుతో మహిళలను నోటికొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావులో పశ్చాత్తాపం లేదు. ఇంతవరకు మహిళలకు క్షమాపణ కూడా చెప్పలేదని రాయపాటి శైలజ అన్నారు.